# గడ్డి మేసిన ప్రభువులు

'నా నోటివెంట మాటరావడం తడవుగా 'చిత్తం చిత్తం' అంటూ దాన్ని మింగేసి వూరుకునేవాళ్ళను చూస్తే నాకు పరమ అసహ్యమోయి శేషయ్యా.'

'చిత్తం! అసహ్యమేనండి తమకు'

'నేను చెప్పేదాన్ని కొంచెమేనా విని అందులో సబబూ సందర్భమూ వుందో లేదో గమనించి మరీ చిత్తం చిత్తం అంటూ ఈ కొట్టాలిగాని—'

'చిత్తం! అంతేనండి'

నేను చెప్పేది ప్రతిదీ వేదవాక్యమే అనుకుని, దానికి తిరుగులేదనుకుని, అది నా నోటివెంట రాకపూర్వమే 'చిత్తం' అనడానికి ఆయత్తపడేవాళ్ళమీద నాకు ఎంతమాత్రమూ గౌరవం ఉండదు—'

చిత్తం! ఎందుకుంటుందండీ?'

"చూడు శేషయ్యా! నేను గొప్పవాడినే కావచ్చు. అనేకమంది నాకు సేవకులే కావచ్చు, అనేకమంది నేను శాశించిన ప్రకారం చేయడమే తమ విధిగా భావించుకోవచ్చు కాని, నేను చెప్పిన ప్రతిదానికి తిరుగులేదనుకోవడం—'

'చిత్తం—'

'నేను చెప్పిన ప్రతిదానికీ తిరుగులేదనుకోవడం—'

'చిత్-త్-'

'తిరుగు లేదనుకోవటం ఏమిటనుకున్నావ్!—'

'చిత్తం-ఏమిటనుకున్నానండీ?'

'పరమ మూర్ఖత!'

'చిత్తం! పరమ మూర్ఖతేనండి. కాదనగలనా?'

'నేను సాధారణంగా తెలివితేటలుగానే మాట్లాడుతాననుకో. కాని, ఏ కారణం చేతనైనా నేను ఆవుకు మూడే కాళ్లంటే......'

'చిత్తం! మీరు చెప్పిన ఆవుల్లాటివి లేకపోలేదండి—'

'వున్నాయా? శేషయ్యా, ప్రపంచంలో అలాటి ఆవులున్నాయా? వుంటే యిన్నాళ్లనుంచీ చెప్పావు కావేమోయి?'

'చిత్తం! తమకు తెలియకపోతుందా అని దేవరవారితో చెప్పడానికి సాహసించ లేకపోయానండి—'


'ఓహో! అలాగనా! సరే, చూడు శేషయ్యా, ఇకముందుమాత్రం అలాంటి వింతలేమైనావుంటే నాతో చెప్పడం మానకు- ఇంతకూ—ఆవుని నువ్వు చూశావా?'

---

యం.యస్. మూర్తి

---

# లైఫ్‌బాయ్ ఎక్కడో ఆరోగ్యం అక్కడ




రోజంతా పని చేసి చేసి అలసిపోయినప్పుడు,
బాగా ఆటలాడినప్పుడు లైఫ్‌బాయ్‌తో
స్నానాన్ని మించినది లేదు. మీ అలసట
పోగొట్టి మీకు మళ్లీ శుభ్రంగా, ఆరోగ్యంగా
ఉన్న అనుభూతినిస్తుంది లైఫ్‌బాయ్.

**లైఫ్‌బాయ్**
**మురికిలోని క్రిములను వదలగొడుతుంది**

INTAS L 95 1811 TL

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

'చిత్తం! నాలుగోకాలు విరిగిపోయి మూడేకాళ్ళు మిగిలిన ఆవుల్ని చాలా చూశానండి—'

'ఈమాటు అలాటి ఆవు కనపడితే ఎంత ఖరీదైనాసరే ఇచ్చి కొనుక్కురా—తెలిసిందా?'

'చిత్తం! తప్పకుండా! ప్రభువుల ఆజ్ఞ దాటగలనా?'

'అయితే శేషయ్యా! నిజంగా అటువంటి ఆవు-మూడు కాళ్ళతో మిగిలిన ఆవు వింతకాదూ?'

'చిత్తం! కాదని అనడానికి ఎవరు సాహసిస్తాడూ తమముందర?'

'రైట్! అలాంటి వింత ఆవును మనం కొనితేవడం అవసరం కదూ?'

'చిత్తం! ముమ్మాటికీ అవసరమేనండి?'

'అయితే చూడు శేషయ్యా, నీకేం మతిచెడిందా?'

'చిత్తం! ఏలినవారు తలిస్తే—'

'శుద్ధ వెర్రివెధవ్వోయి నువ్వు!'

'చిత్తం! తప్పకుండా!!

'మూడుకాళ్ల ఆవేమిటోయి? మతిలేని మాట?'

'చిత్తం! తమరు చెప్పింది సరేనండి'

'నాలుగోకాలు విరిగిపోయినంత మాత్రాన అది మనకు వింత ఎలాగవుతుందీ? శుద్ధ చవట వెధవ్వోయి నువ్వు!'

'చిత్తం ముమ్మాటికీ నండి!'

'పైపెచ్చు నాలుగోకాలు విరిగిపోయిన ఆవు మనకి అవసరమనుకొని తెస్తానంటావు కూడాను! ఇంత వెధవముండ ఆలోచన...'

'చిత్తం! ఇంత బోడిముండ ఆలోచన!'

'అటువంటి ఆవు విచిత్రమనీ దాన్ని కొనితేవాలని నేనే చెప్పాననుకో—'

'చిత్తం ఏలినవారు అబద్ధాలాడతారా? మీరే చెప్పారు—'

'నేనే చెప్పినప్పటికీ-ఇటుచూడు శేషయ్యా-నీ బుద్ధి ఎక్కడ తగలబడిందోయి—వెధవమ్మా'

'చిత్తం! నేను అప్పుడే అనుకున్నానండి—'

'ఏమని?'

'చిత్తం తమరు—'

'ఏమిటి శేషయ్యా? ఏమనుకున్నావు? చెప్పు త్వరగా—'

'చిత్తం! తమరు గడ్డి తింటున్నారనీ, తమర్ని గడ్డి తినకుండా చేయాలనీ—ఈ అవసరం నాకు ఇప్పుడే తెలిసి వచ్చిందండి.' *